**విలేకరులు కావలెను**

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

18-2-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 168

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్




- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ప్రభాత సూర్య** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం..

2లో



## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా

కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు

2లో

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు

కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు




**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం

## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కెసిఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కెసిఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత



**హైదరాబాద్,ప్రభాత సూర్య** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో



## అమెరికా భద్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం

- రూల్స్ అతిక్రమిస్తూ సహించేది లేదు
- ఎలాంటి వీసాలనైనా వెంటనే రద్దు చేస్తాం
- విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో

2లో



# హంగ్‌లూ హస్తానికే

## కాంగ్రెస్ ఖాతాలోకి మరో 7 మునిసిపాలిటీలు

మునిసిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతూనే ఉంది. మరో 7 మునిసిపాలిటీలను తన ఖాతాలో వేసుకుంది. ఈ నెల 13న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడ్డ 11 మునిసిపాలిటీల్లో మంగళవారం 8 చోట్ల ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. వీటిలో ఏడు మునిసిపాలిటీలు కాంగ్రెస్‌కే దక్కాయి.

- 92కు చేరిన అధికార పార్టీ చైర్మన్ల సంఖ్య
- వాయిదా పడ్డ 11 మునిసిపాలిటీల్లో 8 చోట్ల
- చైర్మన్ ఎన్నిక పూర్తి.. బీఆర్ఎస్ కు మరొకటి
- మరో రెండు చోట్ల ఎన్నికలు మళ్లీ వాయిదా
- ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు స్టే

(ప్రభాత సూర్య ),తెలంగాణ బ్యూరో )



## ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

## సంచలనం రేపిన మదనపల్లి ఘటన

- బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన హోంమంత్రి
- కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

## జెఇఇ మెయిన్ పరీక్షల్లో మెరిసిన బీసీ విద్యార్థులు

- పరీక్ష కు హాజరైన 318 మంది విద్యార్థులు
- 100పర్సెంటైల్ పైగా సాధించిన 5గురు విద్యార్థులు
- 80 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన 28మంది విద్యార్థులు
- అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం

ఛైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక

తొర్రూరు చేజారడంతో ఎర్రబల్లి కన్నీరు



2లో

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,ప్రభాత సూర్య** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు

# హంగ్‌లూ హస్తానికే

(మొదటి పేజీ తరువాయి)

వీటితో కలిపి 92 మునిసిపాలిటీలు హస్తం పార్టీ ఖాతాలో చేరాయి. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు హంగ్ మునిసిపాలిటీల్లో మరొకటి దక్కింది. దీంతో కలిపి ఆ పార్టీకి గెలుచుకున్న మొత్తం మునిసిపాలిటీల సంఖ్య 18కి చేరింది.

రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలకుగాను ఇప్పటికి 113 చోట్ల చైర్మన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. క్యాతనపల్లి, ఖానాపూర్ మునిసిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడగా, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎన్నికపై హైకోర్టు స్టే విధించింది. ఇల్లందు, సుల్తానాబాద్, ఇంద్రేశం, కాగజ్‌నగర్, జహీరాబాద్, డోర్నకల్, జనగామ, తొర్రూర్ మునిసిపాలిటీల్లో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక పూర్తయింది. కాగజ్‌నగర్ మునిసిపాలిటీని బీజేపీ పొత్తుతో కాంగ్రెస్ దక్కించుకుంది. కాంగ్రెస్‌కు చెందిన షాహీన్ సుల్తానా చైర్‌పర్సన్ గా, బీజేపీ కౌన్సిలర్ కొత్తపల్లి అనిత వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మున్సిపాలిటీ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక మంగళవారం ప్రశాంతంగా పూర్తయ్యింది. శిబిరంలో ఉన్న కాంగ్రెస్ సభ్యులు ఎన్నిక షెడ్యూల్ తేదీ అయిన 16వ తేదీ నిర్ణీత సమయానికి చేరుకోకపోవడంతో ఆ ఎన్నిక వాయిదా పడిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన ఎన్నికలో చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్‌కు చెందిన దొడ్డ కిరణ్‌మిత్ర, వైస్‌చైర్మన్‌గా పెండేల రాజు ఎన్నికయ్యారు.



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మునిసిపాలిటీని కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చైర్మన్ గా బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ గా అంతటి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ సాధించినా.. చైర్మన్ పదవి విషయంలో నెలకొన్న పోటీ కారణంగా మంగళవారానికి ఎన్నిక వాయిదా పడింది.

**ఏకాభిప్రాయం కుదరడంతో..**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిసిపాలిటీని కూడా కాంగ్రెస్ చేజిక్కించుకుంది. ఇక్కడ చైర్మన్ పదవి విషయంలో ఏకాభిప్రాయం కుదరక వాయిదా పడగా.. మంగళవారం మహ్మద్ యూస్న?ఫను చైర్మన్ గా ఎన్నుకున్నారు. కాంగట?స్రకు మద్దతిచ్చిన ఇండిపెండెంట్ అభ్యర్థి శిరీషాసురేందర్‌రెడ్డి వైస్ చైర్‌పర్సన్ గా ఎన్నికయ్యారు. ఇక ఇంద్రేశం మునిసిపాలిటీలోనూ చైర్మన్ పదవి విషయంలో ఏకాభిప్రాయం కుదరక వాయిదా పడగా.. మంగళవారం చైర్‌పర్సన్ గా, వైస్ చైర్‌పర్సన్ గా బీఆర్ఎస్‌కు చెందిన ప్రమీల, హరీశరెడ్డి ఎన్నికయ్యారు. మరోవు మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మునిసిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మనుషులు మంత్రి జి.వివేక్, ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్ ను అడ్డుకొని రాళ్లదాడికి దిగారు. సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతుండగా, ఇరు పార్టీ సభ్యుల మధ్య వివాదం చేలరేగింది. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల ప్రత్యేకాధికారి ప్రకటించారు.

**'డ్రా'తో తేలిన ఎన్నిక..**

జనగామ మునిసిపల్ పీఠం హైడ్రామా నడుమ హస్తం పార్టీని వరించింది. అనేక నాటకీయ పరిణామాలు, ఉద్రిక్తతల మధ్య డ్రా తీయగా.. చైర్మన పదవి కాంగ్రెస్‌కు చెందిన కడకంచి బాలమణికి దక్కింది. వైస్ చైర్మన పదవి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి బీఆర్ఎస్‌కు మద్దతిచ్చిన బూష పర్వతాలును వరించింది. మరోవైపు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు, డోర్నకల్ మునిసిపాలిటీల చైర్మన, వైస్‌చైర్మన ఎన్నికలు పోలీసుల నిఘా నీడన జరిగాయి. బీఆర్ఎస్ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎంపీ మాలోతు కవితలను నర్సింహులపేటలో అరెస్టు చేయగా, మరో మాజీమంత్రి సత్యవతిరాథోడ్‌ను మహబూబాబాద్‌లో హౌస్ అరెస్ట్ చేశారు. కాంగ్రెస్‌కు చెందిన తూనం శ్రావణ్ చైర్మనగా, సోమ రజిని వైస్ చైర్‌పర్సనగా ఎన్నికయ్యారు. ఇక డోర్నకల్‌లో కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ రావడంతో ఆ పార్టీకి చెందిన కొండేటి రాజకుమారి చైర్‌పర్సనగా, మాద లావణ్య వైస్ చైర్‌పర్సనగా ఎన్నికయ్యారు. కాగా, నిర్మల్ జిల్లా ఖానాపూర్ మునిసిపల్ చైర్మన, వైస్ చైర్మన ఎన్నిక మరోసారి వాయిదా పడింది. ఇరు పార్టీల సభ్యులెవరూ మంగళవారం కూడా హాజరు కాకపోవడంతో వాయిదా వేశారు.

## ఇబ్రహీంపట్నం ఎన్నికపై కోర్టు స్టే..

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మునిస్పల్ చైర్మన, వైస్ చైర్మన ఎన్నికపై హైకోర్టు స్టే విధించింది.. 19వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరిని కిడ్నాప్ చేశారని, ఆయనను కోర్టులో ప్రవేశపెట్టేలా పోలీసులను ఆదేశించాలంటూ ఆయన కుమారుడు ఆకుల హరికాంత్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన దాఖలు చేశారు. ఈ పిటిషనపై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఆకుల యాదగిరిని బుధవారం తమ ఎదుట ప్రవేశపెట్టాలని ఆదేశించింది. యాదగిరి ఓటు వేయకుండా మునిసిపల్ చైర్మన ఎన్నికను నిర్వహించరాదని, ఒకవేళ నిర్వహించినా సదరు ఎన్నిక చెల్లదని పేర్కొంది. అయితే యాదగిరి కిడ్నాప్ కాలేదని, మునిసిపల్ చైర్మన ఎన్నికకు హాజరయ్యారని, ఎన్నిక ఫలితాలు ప్రకటించేలా ఆదేశాలు జారీచేయాలని లంచ్ మోషన్ రూపంలో మరో పిటిషన దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఎలాగూ బుధవారం యాదగిరిని ప్రవేశపెట్టాలని ఆదేశాలు ఇచ్చినందున బుధవారమే విచారణ చేపడతామని పేర్కొంది.

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది.

## ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17(ఆర్ఎన్ఎ): సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు.

## అమెరికా భద్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం

**వాషింగ్టన్:** అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో విదేశీయులకు మరో వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ భద్రతకు వ్యతిరేకంగా వ్యవహరించే విదేశీయుల వీసాలను రద్దు చేసి వారిని వెనక్కు పంపించేస్తామని స్పష్టం చేశారు. అమెరికా ఈసా హక్కు కాదని గుర్తుంచుకోవాలన్నారు. అమెరికాకు వచ్చిన విదేశీ టూరిస్టులు, జర్నలిస్టులు, విద్యార్థులు అందరికీ ఈ హెచ్చరిక వర్తిస్తుందని అన్నారు. అమెరికా జారీ చేసే వీసాకు పలు పరిమితులు ఉంటాయని మంత్రి మార్కో రూబియో చెప్పారు. విదేశీ పర్యాటకులు వీటికి లోబడే ఉండాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గతంలో పలుమార్లు చెప్పినా జనాలకు ఎందుకు బోధపడటం లేదో తనకు అర్థం కావటం లేదని కామెంట్ చేశారు.

## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు.

## తెలంగాణ భవన్‌లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు.

## సంచలనం రేపిన మదనపల్లి ఘటన

**అమరావతి:** మదనపల్లిలో జరిగిన దారుణ ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరమని పేర్కొంటూ, బాధితురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఘటనకు సంబంధించి ముందుగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియాలో తనను ట్యాగ్ చేశారని అనిత తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో ముద్దాయి డ్రగ్స్ లేదా గంజాయి సేవించలేదని, అయితే మితిమీరిన మద్యం సేవించినట్లు గుర్తించామని వెల్లడించారు. మొదట బాలిక అదృశ్యమై ఉండవచ్చని అనుకున్నామని, కానీ స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు విచారణ చేపట్టి బాలిక మృతదేహాన్ని ఆమె ఇంటి ఎదురుగా గుర్తించారని తెలిపారు. నిందితుడిని తమకు అప్పగించాలని స్థానికులు ఆందోళనకు దిగారని హోంమంత్రి చెప్పారు. అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండటంతో, విచారణకు ఆటంకం కలగకుండా బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకి రలించారు. అలాగే నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

## లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

మహబూబాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. చైర్మన్ ఎన్నిక పక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా చైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు.

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పటాన్చెరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య :** మండలం లోని బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం సాధించిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలోని పృథ్వీరాజ్ ఈకార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి ప్రజల కలలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ అ ని కొనియాడారు. తెలంగాణ కోసం చేపట్టిన దీక్షలు, ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత కేసీఆర్ దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని వివరించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. కేసీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అని పృథ్వీరాజ్ గారు స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొడంగల్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నందారం ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన గోపి రజక



**కొడంగల్, ఫిబ్రవరి 17(ప్రభాత సూర్య):** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి, తన చాకచక్యంతో అనేక గ్రామాల సర్పంచ్‌లను గెలిపించి, మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నందారం ప్రశాంత్ అన్న కష్టానికి ఈ పదవి తగిన గుర్తింపు. ప్రశాంత్ అన్న నాయకత్వంలో కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ఇది మున్సిపాలిటీలో సుపరిపాలనకు నాంది అని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కోడంగల్ పట్టణం మరింత సుందరంగా, సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షిస్తూ ప్రశాంత్ అన్నకు ప్రత్యేక అభినందనలు. ప్రజాసేవలో ప్రశాంత్ అన్న మార్కు షురూ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

# కండర క్షీణిత బాధితులకు నర్రి లింగస్వామి ఆరోతేజ్ చేయూత



**సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జై హింద్ ఫంక్షన్ హాల్ నందు పదవ తరగతి మిత్రుడు యువ నాయకుడు నర్రి లింగస్వామి ఆరోతేజ్ సమకూర్చిన నిత్యవసర సరుకులు సివియర్ డిజాబిలిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ ఆధ్వర్యంలో తీవ్ర వైకల్యం కలిగిన 30 మంది దివ్యాంగులకు నర్రి లింగస్వామి ఆరోతేజ్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షులు కండరాల క్షీణిత వెన్నుముక తీవ్ర వైకల్యం కలిగిన బాధితుల సమస్యలు వివరిస్తూ తనకు తానుగా ఏ పని చేసుకోలేరు కండరం కరిగి క్షీణింప చేస్తుంది వీల్ చైర్ కి మంచానికి పరిమితం చేస్తుంది 15000 పెన్షన్, సంరక్షకుడునీ సమకూర్చాలని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని మాట్లాడారు మనసున్న దాత నర్రి లింగస్వామి మాట్లాడుతూ మామూలుగా దివ్యాంగులు అంటే చాలామందిని చూశాను కానీ మీలాంటి వాళ్ళని చూడడం ఇదే మొదటిసారి మిమ్మల్ని ఇలా చూస్తుంటే చాలా బాధేస్తుంది అయినా కూడా ఆత్మస్థైర్యం కోల్పోవద్దని నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు మీకు ఉంటాయని ఈ సాయం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది నా మనస్ఫూర్తినిచ్చింది ఇకముందు కూడా మీ వెన్నంటే ఉంటానని మాట్లాడారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి విచ్చేసి మీలాంటి దివ్యాంగులను ఇంతకుముందు చూడలేదు నా వంతు సహాయ సహకారాలు కచ్చితంగా ఉంటాయి ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ కత్తుల పుట్టినరోజు తోటి పదవ తరగతి స్నేహితుల తో కలిసి ఘనంగా నిర్వహించారు తరువాత చక్కని భోజనం పెట్టి అందర్నీ సంతోషం పజేశారు అని సొసైటీ అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ యువ నాయకులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ లో గీతం విద్యార్థికి కాంస్య పతకాలు

**పటాన్చెరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య :** మండలం లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో చివరి ఏడాది బీ.టెక్. (సీఎస్ఈ) విద్యార్థి ఎస్.వీరంద్ర ఫిబ్రవరి 4 నుంచి 8వ తేదీ వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అరీనాలో నిర్వహించిన ఐదవ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్-2026 పోటీలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో దాదాపు పది దేశాలకు చెందిన అథ్లెట్లు పాల్గొన్నారు. సీనియర్ కేటగిరీలో పోటీపడిన వీరంద్ర అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఆయనతో పాటు తెలంగాణ బృందంలోని ఇతర సభ్యులు కూడా ప్రతిభ కనబరచి కిక్ లైట్, లైట్ కాంటాక్ట్, జూనియర్ విభాగాలలో బంగారు, వెండి పతకాలను గెలుచుకున్నారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి తదితరులు వీరంద్ర సాధించిన విజయానికి అభినందనలు తెలియజేశారు. ఆయన అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించడానికి కృషి చేయమని ప్రోత్సహించారు.

# జీ మెయిన్స్ 2026 లో 96.91స్కోర్ సాధించిన మహమ్మద్ అసద్ షరీఫ్





**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 17( ప్రభాత సూర్య ):** పేదరికం కష్టాలు ఒకవైపు తండ్రి అంగ వైకల్యం భాద మరోవైపు అయినా ఆర్థిక ఇబ్బందులు అదిగమించి జీ మెయిన్స్ 2026 లో 96.91స్కోర్ సాధించిన సంస్థాన్ యువకుడు మహమ్మద్ అసద్ షరీఫ్ ఘన సన్మానం చేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపక బృందం. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలి ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి మహమ్మద్ అసద్ షరీఫ్ కు జీ మెయిన్స్ సేసన్1 ఫలితాలలో 96.91స్కోర్ సాధించడం జరిగింది. ఎలాంటి కోచింగ్ లేకుండానే పోటీ పరీక్షలో మంచి స్కోర్ చేసిన మహమ్మద్ అసద్ కు అదేవిదంగా వారి తల్లిదండ్రులు మహమ్మద్ నహీమా షరీఫ్ అశ్రఫ్ ఉన్నిసా బేగం కు కాలేజి తరుపున సన్మానం చేసి స్వీట్ తినిపించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని అసద్ నిరూపించాడని అధ్యాపక బృందం కొనియాడారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 447మార్కులతో మండల టాప్ ర్యాంకరగా నిలిచిన అసద్ షరీఫ్ కు మంచి భవిష్యత్ ఉందని , ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వాదించారు. చదువు పై శ్రద్దపెట్టి మంచి స్కోర్ సాధించి నందుకు అనందంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు.

# చౌటుప్పల్లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్.ఫిబ్రవరి 17. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసే స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్స్,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ... తెలంగాణ ఉద్యమ నాయకుడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఆసరా పింఛన్లు, కాలేశ్వరం ప్రాజెక్టు, వృద్ధాప్య పింఛన్లు, రైతుబంధు, వ్యవసారంగానికి 24 గంటలు కరెంటు, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలే కాకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్మణీయుడుగా ఉన్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, తాజా కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్ గౌడ్, గడ్డం ఇందిరా రాజరత్నం, దయాకర్ చారి, గ్రామ సర్పంచులు కాకి శ్రీలత సుందర్, సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి,కానుగు బాలరాజు, తూర్పునూరి మల్లేశం గౌడ్,చుక్క యాదయ్య, తాడూరి పరమేష్, గుండెబోయిన వెంకటేశం, అంజయ్య యాదవ్, సుర్వి మల్లేశం, జక్కిడి జితేందర్ రెడ్డి, కొత్త పర్వతాలు,ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, రమణ గోని రఘు,చిన్న బాలరాజు, మున్నా, ముషీర్, జమర్, అల్మాస్పేట కృష్ణయ్య, రఘునాథరెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర సాగర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్...

### 101 కిలోల గంజాయి స్వాధీనం: ఇద్దరి అరెస్టు....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని కొల్లూరులో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని శేర్లింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు అనే వ్యక్తి నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొల్లూరు సీఐ గణేష్ పటేల్, ఎస్ఓటీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరాపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్‌డీపీఎస్ సెల్ వాట్సాప్ నంబర్ 9490617444కు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.



# శిల్పారామం లో మహిళా చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ....

**హైటెక్ సీటీ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో శ్రీమతి బెల్లం మాధవి ఆధ్వర్యం లో తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత పెంపొందించడానికి తెలంగాణ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ మరియు సావిత్రి భాయి విమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మహిళా పారిశ్రామిక వేత్తల చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ లో మంగళవారం శ్రీమతి ఉష శిష్య బృందం లలిత స్నాగీతం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనాలు ఎంతగానో అలరించాయి.

# కేసీఆర్ నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలంటూ మొక్కులు.......

## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రత్యేక పూజలు..





**రాజాపేట ఫిబ్రవరి 17 (ప్రభాత సూర్య):** మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపితగా పిలువబడుతున్న కెసిఆర్ నిండు నూరేళ్లు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని వేడుకుంటూ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మంగళవారం రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ కేసీఆర్ పేరున గోత్రనామ అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పక్షాన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ను నంగునూరు రాజు చేనేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ అధ్యక్షులు వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మీడియా కన్వీనర్ గంధమల్ల సురేష్, బబ్బూరి రవీంద్రనాథ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మొలుగు సోమలింగం, పిఎసిఎస్ వైస్ ఎంపీపీ కాకల్ల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్, గుంటి మధుసూదన్ రెడ్డి, కూతురు లింగం , ఆర్టీసీ నర్సిరెడ్డి, కుర్రారం సర్పంచి బొడ్డు భాస్కర్, మేక వెంకటేశ్వర రెడ్డి, మంత్రాల సుమన్,, కటికం వెంకటేశం, బిల్లకుదురు రాజు, సంధుల వెంకన్న, అంకతి సుదర్శన్, కోయ బాలరాజు, సగ్గు ఆంజనేయులు, గొల్ల రాజయ్య, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, మర్ల నాగరాజు తదితరులు ఉన్నారు. పండుగ వాతావరణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుగగా రాజపేటలో టిఆర్ఎస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా జరుపుకున్నారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.



## ఘనంగా యువనేత నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసి తినిపించిన భాస్కర్ రావు ప్రజాప్రతినిధులు


### బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



**మిర్యాలగూడ ఫిబ్రవరి 17:-( ప్రభాత సూర్య) :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తన తనయుడు సిద్దార్థకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి సిద్దార్థకు తినిపించారు. సిద్దార్థ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ దినేష్, షోయబ్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను అభినందించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి



**పటాన్చెరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య :** నియోజకవర్గం లోని టీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని అభినందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు వారి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కెసిఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.

## ఇంద్రేశం మున్సిపాలిటీని కైవసం చేసుకున్న బిఆర్ఎస్

### నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్.

### నూతన చైర్మన్ గా కుశంగుల ప్రమీల.. వైస్ చైర్మన్ గా పట్లోళ్ల హరీష్ రెడ్డి..



**పటాన్చెరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య :** మండలం లోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ కుశంగుల ప్రమీల చైర్మన్ గా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల హరీష్ రెడ్డి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పరిపాలన అందించాలని ఆయన కోరారు. మున్సిపాల్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని..త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## జె మెయిన్స్ సెక్షన్ -1 ఫలితాలలో 96.916 సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎండి అసద్ షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 17(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎండి అసద్ షరీఫ్ ఎంపీసీ ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి పరీక్ష జె మెయిన్స్ సెక్షన్ -1 ఫలితాలలో 96.916 పర్సంటైల్ సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి అధ్యక్షతన ఎండి అసద్ షరీఫ్, అతని తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, గ్రంధాపాలకులు మంగ్య నాయక్, అధ్యాపకులు అసద్ షరీఫ్ ను తల్లిదండ్రులను సత్కరించి అభినందించారు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్లో అథ్లెటిక్స్ విభాగంలో కళాశాలకు చెందిన విద్యార్థిని కే వెన్నెల - ఎంపిహెచ్డబ్ల్యుఐ 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్ విభాగాలలో జిల్లాస్థాయిలో 2 స్వర్ణ పథకాలు సాధించి రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి, గ్రంథ పాలకులు మంగ్య నాయక్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అసద్ షరీఫ్, వెన్నెల వంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని చదువు, ఆటలలో ఉన్నత స్థాయిలో ఎదగాలని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు.






## తంగడపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్.ఫిబ్రవరి 17. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర మాజీ సర్పంచ్ దయాకరాచారి ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా గ్రామంలోని వృద్ధులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు గడ్డం ఇందిర రాజరత్నం,కొయ్యడ శేఖర్, ఊదరి యాదయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకుల బొప్పిడి రఘునందన్ రెడ్డి, రాగిరి సత్యనారాయణ,ఊదరి కిషోర్,రావుల ముత్యాలు,బొడ్డు ముత్యం,ఊదరి మహేష్, నూతి శివ,జిట్ట కృష్ణ,ఎండి అస్లాం,ఊదరి శ్యాంసుందర్, కొమ్మగొనికిషోర్,కేతరాజు శేఖర్,కొయ్యడ లింగస్వామి,నిమ్మల అచ్చయ్య, బొల్లమోని శ్రీకాంత్, కానుగు శివకుమార్,సిలువేరు ప్రవీణ్,ఊదరి బాబురావు, బోల్లమోనణి నరసింహ, నాని,డిజిటల్స్ కేతరాజు, బాలకృష్ణ, జిట్ట వెంకటేష్, జిట్ట లక్ష్మణ్, దాసరి సంజీవ, కొయ్యడ రమేష్, రావుల లింగస్వామి,రామ్ పూరి,మున్నాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మాజీ సీఎం చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు..



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా సమీపంలో తెలంగాణ జాతి పిత, అపర భగీరథుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా, ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ ప్రియతమ నాయకుడు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నారు. లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

# ఘనంగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు..


## శేరిలింగంపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహణ..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నాయకత్వంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుల సమక్షంలో మస్జిద్ బండ కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని, మైదానంలో పచ్చిగడ్డిపై భారీ 72 అడుగుల కేసీఆర్ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించారు. ఈ దృశ్యం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ శతాయుష్మాన్ భవతో వందేళ్లు ఆరోగ్యంగా ఉండి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, వాలా హరీష్ రావు, మాదాపూర్ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్, గోపరాజు శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, కొండాపూర్ డివిజన్ ఇంచార్జ్ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బరాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, విజయ్ రెడ్డి, కె.ఎన్. రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, కొండల్ రెడ్డి, శివరాజ్, మజీద్, ముజీబ్, సంతోష్ నాయుడు, ఈశ్వర్ గౌడ్, బాలా గౌడ్, రవిసాగర్, అశోక్ సాగర్, చారి, జైపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహానాయకుడు కేసీఆర్ అని రవియాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ శ్రేణుల కృషి ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని నాయకులు ధీమాను వ్యక్తం చేశారు.



## మిర్యాలగూడ నియోజకవర్గంలో సార్ ఓటర్ జాబితా సవరణ 65 శాతం పూర్తి



**మిర్యాలగూడ , ఫిబ్రవరి 17:-( ప్రభాకర్ సూర్య) :** మిర్యాలగూడ నియోజకవర్గంలో ఓటర్ జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్) పనులు 65 శాతం పూర్తయినట్టు మిర్యాలగూడ తహసీల్దార్, నియోజకవర్గం ఎఇఆర్ఓ పి. శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో బూత్ లెవెల్ ఆఫీసర్లు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించిన అనంతరం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలు, మిర్యాలగూడ పట్టణంలో 2,41,657 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 1,57,270మంది ఓటర్లను బిఎల్ఓలు 2002-2025 ఓటర్ జాబితాలోని ఓటర్లను సరి చేశారని తెలిపారు. నియోజకవర్గంలో 300 మంది బిఎల్ఓలు, ఆశావర్కర్లు ఎస్ఐఆర్ 65శాతం చేశారని ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి చేస్తారని ఆయన తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ టీ.రామకృష్ణలున్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ అయిన, బీర్ల అయిలయ్య , చామల కిరణ్ కుమార్ రెడ్డి ..



**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల చైర్మన్,వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇస్తామన్న మాట మేరకు రేవంత్ రెడ్డి కలసి పలు అంశాలను చర్చించారు. ఆ తర్వాత జనగామ మున్సిపాలిటీలో బీర్ల ఐలయ్య కు ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ని ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం తో పాటు జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని వాటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ జనగామ పార్టీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ను, చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలేరు లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు ....



**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య:** మంగళవారం రోజున ఆలేరు లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ గారికి దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కొలుపుల హరినాథ్, జూకంటి ఉప్పలయ్య, దయ్యాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతిచెందిన రాములు కుటుంబానికి ఆర్థిక సాయం.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరి రాములు కు షాబాద్ మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్, బీ ఆర్ ఎస్ నాయకులు ఆంజనేయులు, హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ లు హాజరయ్యారు. టీయూడబ్ల్యూజే ఐజేయు షాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఆంధ్రప్రభ యాజమాన్యం మరియు నాయకులు అందరు కలిసి రాములు కుటుంబానికి 8 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. రాములు సతీమణి అలివేలు, కుమారులు వంశీ కృష్ణ, సాయికృష్ణ లకు నగదు అందించారు. ఈ సందర్బంగా షాబాద్ మండల జర్నలిస్టులకు జిల్లా అధ్యక్షులు సలీమ్ అభినందనలు తెలిపారు. పని వత్తిడి మూలంగా ఎవరు కూడా ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయవద్దని, జిల్లా లోని జర్నలిస్ట్ లకు వైద్య శిబిరాలు నిర్వహించి పలు రకాల పరిక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల లో కూడా త్వరలో వైద్య శిభిరాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే కార్పొరేట్ అస్పత్రుల్లో జర్నలిస్ట్ లకు ఉచిత వైద్యాన్ని అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. మీడియా అకాడమీ ద్వారా కూడా రాములు కుటుంబానికి లక్ష రూపాయల సహాయం అందించటానికి కృషి చేస్తామన్నారు.

## కొలనుపాక లోని కోమట్ల మఠాన్ని అభివృద్ధి పదంలో తీసుకురావాలన్న ప్రొద్దుటూరి రమేష్....

**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య:** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కోమట్ల మఠానికి అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిన దింటకూర్తి సంధ్య-మురళి కృష్ణ దంపతులు ముందుకు రావడం అభినందనీయమని ×ఎఖీ యాదాద్రి, భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరి. రమేష్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ గుప్తా మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కొలనుపాక గ్రామంలో కులానికిఓక్క మఠం 18 కులాలకు 18 మఠాలు ఇక్కడ వెలిసి ఉన్నాయి. అందులో కోమట్ల మఠం ఒకటి అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థలో చేరుకోవడం జరిగింది . ఈనాడు మురళీకృష్ణ దంపతులు వచ్చి మఠానికి అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల ఉమేష్, నంగునూరి కృష్ణమూర్తి, సత్తయ్య,దిడిగం వీరయ్య, దిడిగం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గట్టుప్పల్ లో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి17:గట్టుపల్ మండల కేంద్రము లో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ జాతి పిత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు కేకు కట్ చేసిఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు బండారు చంద్రయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్ర తీసుకొచ్చిన నాయకుడని వచ్చిన తెలంగాణ రాష్ట్ర నీకి పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధి సంక్షేమ పథకాలు అమ్మలు పరిచి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రి అనిపించుకున్న కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్న కేసీఆర్ గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెరట్టుపల్లి మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య అంతంపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఐతరాజు హనుమంతు వనం రమేష్. రుద్రగోని వెంకటేశం. భీమనపల్లి అచ్చయ్య భీమనపల్లి ప్రవీణ్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్నర్ కిషోర్ చిలుకూరి అంజయ్య మలిగే లింగస్వామి పున్న ఆనందు జూలూరు పురుషోత్తం కర్నాటి వెంకటేశం మలిగే మల్లేష్ బావనుల శ్రీనివాసులు నారని జగన్ బిపిఎల్ కర్నాటి అబ్బయ్య నీలాంటి వెంకటేశం పిసికే రాంబాబు గుర్రం యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## వెంట్రుక యాదగిరి కుటుంబానికి ఆర్థిక సాయం బియ్యం అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి .......

**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య :** ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో ఇటీవల చనిపోయిన వెంటుక యాదగిరి గారి కుమారుడు వెంటుక మహేష్ చనిపోవడంతో వారి కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి 50 ఎస్త్ర ల బీయ్యం మరియు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిగూడెంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు....




**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య.:** ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని కేసీఆర్ కి దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ బండి పృథ్వి, రాణి శ్రీనివాస్,బీజని బాలురాజ్,ఇంజ రాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి, ముద్దేపాక లక్ష్మయ్య, గోపు మహేందర్ రెడ్డి, ముద్దేపాక నరసయ్య, అంజద్, గంగాధరి రాజు, సంగీ స్వామి, కళ్లెం రవి,ఆలేటి నరసయ్య, బొప్పాపురం వెంకటేష్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, ముద్దేపాక కృష్ణ, ఎర్ర నాగేష్, గ్యార సుదర్శన్, అల్వాల చంటి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా ఎన్విరాన్మెంటల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన




**మిర్యాలగూడ , ఫిబ్రవరి 27:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం రాజీవ్ నగర్, దుర్గానగర్, సాల్వెంట్ ఆయిల్ మిల్, మాలోతో తండా, కేశవ్ నగర్, కొత్తూరు, వెంకటాద్రిపాలెం పరిధిలోని 2 గ్రామపంచాయతీల అంగన్వాడీ సెంటర్లలో మంగళవారం చిన్నపిల్లలకు స్కూల్ బ్యాగులు ఫాతిమా ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఫౌండర్ చైర్మన్ మొహమ్మద్ పర్వేజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, అంగన్వాడీ ఆయాలు, టీచర్లకు ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, కూల్డ్రింక్స్, జంక్ఫుడ్కు దూరంగా ఉండాలని, హరితహారం పెంచాలని, సీజనల్ ఫ్రూట్స్పై అవగాహన కల్పించారు. రోజూ ఇంటికి 6--10 ప్లాస్టిక్ కవర్లు చేరుతున్నాయని, వాటిని కాల్చినప్పుడు విడుదలయ్యే రసాయనాలు శ్వాసకోశ, జీర్ణ, గుండె సమస్యలకు దారితీస్తున్నాయన్నారు. సింగిల్ యూజ్ బాటిల్స్ను మళ్లీ వాడటం వల్ల నానో-ప్లాస్టిక్స్ శరీరంలోకి చేరే ప్రమాదం ఉందని, పిల్లలకు మొబైల్లో రీల్స్ చూపించడం ఆరోగ్యానికి హానికరమని డాక్టర్లు చెబుతున్నారని గుర్తుచేశారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటం అందరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, సహాయ కార్యదర్శి శేఖర్, అంగన్వాడీ టీచర్లు నరసింహ, సుల్తానా, షబానా, ఝాన్సీ, లక్ష్మీ, యశోద, శారద, సునీత, ఆయాలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కార్యసాధకుడు కేసీఆర్





### బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచి

### మిర్యాలగూడలో ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

### ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, విజయసింహారెడ్డి

మిర్యాలగూడ ఫిబ్రవరి 17:- (ప్రభాత సూర్య) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కార్యసాధకుడు అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అభివర్ణించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నిర్వర్తించిన కృషి చరిత్రాత్మకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలే కాకుండా ప్రకటించని హామీలను కూడా ఒక్కోటి నెరవేరవేర్చిన మాహానేత కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బీఆర్ఎస్ కార్యాలయంలో ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన భారీ కేకును కట్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులంతా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని కేసీఆర్ పుట్టినరోజును వేడుకలా జరుపుకున్నారు. అనంతరం శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల్లో నిర్వహించిన రక్తదానం శిబిరాల్లో భాస్కర్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. సుమారు 50 మంది యువకులు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రశంశపత్రాలను అందజేసి అభినందించారు. అనంతరం శెట్టిపాలెం గ్రామంలో మొక్కలు నాటారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణ మాదిరి దేశం కూడ అభివృద్ధి చెందాలంటే కేసీఆర్తోనే సాధ్యమవుతుందన్నారు.

### బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్‌కి

## వివాహ వార్షికోత్సవ వేడుకలు..

### ప్రముఖుల, శుభాకాంక్షలు,అభినందనల వెల్లువ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆర్గనైజ్ సెక్రెటరీ హరికృష్ణ చారి బృందం. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ దంపతుల వివాహ శుభ దిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి తన మిత్రులతో సహా వెళ్లి బేరి రామచంద్ర యాదవ్ ని శాలువాతో పూల దండలతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషంగా పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా శుభంగా లాభంగా సంతోషంగా జీవితం గడపాలని భగవంతుని ప్రార్థిస్తూ కలవడం జరిగింది వివాహం రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో హరికృష్ణ చారి తో పాటు మనోజ్ కుమార్ రాధాకృష్ణ, గోపికృష్ణ, భాను ప్రకాష్, మిగతా మిత్రులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## 23న సంత్ సేవాలాల్ జయంతి ఘనంగా జరుపుకోవాలి

### సబ్ కలెక్టర్ అమిత్, డిఎస్పీ రాజశేఖర్



మిర్యాలగూడ, ఫిబ్రవరి:-17( ప్రభాత సూర్య): మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 23న ప్రభుత్వ పరంగా సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను బంజారాలు వైభవంగా జరుపుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పి రాజశేఖర్ రాజులు కోరారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గిరిజన సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంజారాలు అత్యంత భక్తి భావంతో జరుపుకునే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బంజారా నేతలదేనని సూచించారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారుల ద్వారా చేయించడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉత్సవాల రోజు డప్పు వాయిద్యాలు, గిరిజన వేషాధారణ, ర్యాలీకి ఎటువంటి ఆటంకం లేకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. సమావేశంలో తహసిల్దార్లు పి.శ్రీనివాస్, జవహర్లాల్, రాగ్యా నాయక్, హేమలత, పావని సరోజ, ఎంపిడిఓలు కరుణాకర్, వంశీధర్, మొహ్సిన్, జితేంద్రరెడ్డి, గిరిజన సంఘాల నాయకులు డి.రవితేజ, నాగునాయక్ రవినాయక్ ఎర్రనాయక్ మానియా నాయక్ సర్పంచ్లు సిద్దునాయక్ శ్రీహరినాయక్ దాస్యనాయక్ కౌన్సిలర్లు అశోక్ నాయక్ సుధాకర్ నాయక్ ఉద్యోగ సంఘాల నాయకులు మాలోతు దశరథనాయక్, కుర్ర కృష్ణ , భాష్యానాయక్ పాల్గొన్నారు.



## జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి......

**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య.:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంశాఖ మంత్రి కుందూరు జానారెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జనారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సీనియర్ నాయకుడిగా జనారెడ్డి మార్గదర్శకత్వం పార్టీకి ఎంతో అవసరమని ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. జనారెడ్డి కూడా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింతగా గెలుచుకోవాలని సూచించినట్లు తెలిపారని అన్నారు.

## ఓడిన బిఆర్ఎస్ అభ్యర్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ......



**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య :** ఆలేరు పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసిన 2,5,6,7,8,9,10,11,12వ వార్డులకు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓడిన పోయిన అభ్యర్థులను వారి ఇండ్లకు కార్యకర్తలు, నాయకులతో కలిసి పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. వారి వెంట పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, సిరిగిరి విద్యాసాగర్, జూకంటి పెద్ద ఉప్పలయ్య, కుండే సంపత్, దయ్యాల సంపత్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి లక్ష్యసాధనతో ముందుకు వెళ్ళాలి..

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి... సీఐ యాలాద్రి.....







**ఆలేరు ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య:** చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని ఆలేరు జ× యాలాద్రి అన్నారు. ఆలేరు లోని పద్మావతి గార్డెన్ లో వెంకట రమణ జూనియర్ కాలేజి ఫేర్వెల్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కాలేజి ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు జ× యాలాద్రి, సీనియర్ జర్నలిస్టు తిరునగరి శ్రీనివాస్, విశ్రాంత మండల విద్యాధికారి పటేల్ సుధాకర్ రెడ్డి, కళాశాల చైర్మన్ కటకం నందం లు జ్యోతి ప్రజ్వలన చేశారు. సీఐ యాలాద్రి మాట్లాడుతూ యువత అందరికీ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. రోడ్లపై వాహనాలు నడిపే వారు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎన్నో యాక్సిడెంట్లు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే తిరునగరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు రావాలని కోరారు. ధైర్యంగా ముందుకు వెళతామని గురువులకు భరోసా ఇవ్వాలని, సంకల్పంతో పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. మాజీ మండల విద్యాధికారి పటేల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి అంటే నియమ నిబంధనలు పాటించాలి. చదువు సంస్కారం అనేది అందరికీ ఉండాలి. ఎ= కాలెజి అంటేనే ఆలేరు లో రాష్ట్ర స్థాయిలో ఫలితాలు తెస్తుంది. నేటి తరంలో స్కాలర్షిప్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ కాలెజి ను ముందుకు వెళ్ళడం గర్వించదగిన విషయమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి బయటకి వెళ్లకుండా ఆలేరు పరిసర ప్రాంతాల వారికి ఉత్తమ ఫలితాలు సాధించాలని కాలేజీని స్థాపించడం అభినందనీయం అన్నారు .డబ్బుంటేనే రాజకీయం అనే తీరు మార్చాలని సూచించారు. కాలెజి చైర్మన్ నందం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలి. గత సంవత్సరం లో ఫలితాలు సాధించిన విద్యార్థులకు అతిథులచే బహుమతులు అందజేశారని తెలిపారు. అనంతరం




ముఖ్య అతిథులను కాలేజి ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు ఉప్పలి రాజు, పరుషరాములు, మానస, మధుసూదన్, వీరాచారి, కమలాకర్, సునంద, కృష్ణ కుమార్, ఉపాచారి, రమేష్, ఇందిర, లావణ్య, సుభాష్, సుభాష్, నమేర జాస్మిన్, పటేల్ వంశి రెడ్డి, సింధు, నర్మదా, భార్గవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి....



అడిషనల్ కలెక్టర్ మాధురి




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 17:** ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ మాధురి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎలాంటి తప్పిదాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలన్నారు. బిఎల్ఓ లు మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈఆర్ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తయ్యేలా సహకరించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బిఎల్ వో లు అంకితభావంతో పనిచేసేలా సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఎం సివిల్ సప్లై అంబాదాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకారేశ్వర ఆలయంలో ముగిసిన శివరాత్రి వేడుకలు..!

## అగ్ని గుండ ప్రవేశానికి భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులు





**మహేశ్వరం ప్రతినిధి (ప్రభాత సూర్య):** మహా శివరాత్రి సందర్భంగా రావిర్యాలలో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో నాల్గవ రోజు భద్రకాళి మాత,శ్రీ వీర భద్రేశ్వర స్వామి పూజలు నిర్వహించి అగ్నిగుండ ప్రవేశంతో ముగించారు.ప్రతి ఏట మహా శివరాత్రి ఉపవాస దీక్షలను విరమించిన అనంతరం సాయంత్రం 4 గంటల నుండి శ్రీ భద్రకాళి మాత ప్రతిమను పిండితో చేసి అమ్మవారిని అలంకరణ గావించి..వీర భద్రస్వామిని గ్రామ పుర వీధుల్లో ఊరేగించి అగ్ని గుండాన్ని సిద్ధం చేస్తారు ఉదయం 4 గంటలకు విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో శివ భక్తులు ఓం నమః శివాయ అంటూ అగ్ని గుండ ప్రవేశం చేస్తారు.అగ్ని గుండ ప్రవేశానికి గ్రామ నలుమూలల నుండి చిన్నలు,పెద్దలు అధికసంఖ్యలో పాల్గొంటారు.అగ్ని గుండ ప్రవేశం చేయడం ద్వారా మన పై ఉన్న దుష్టశక్తుల ప్రభావాన్ని పారద్రోలి,ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలుగజేసి గ్రామాన్ని సుభిక్షంగా వుంటుందని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షుడు బోధ మాధవరెడ్డి,కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంగారం ధరలు పెరగడంతో పెరుగుతున్న దొంగతనాలు



**తుర్కపల్లి ఫిబ్రవరి17 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు, సాయంత్రం 6 గంటల ప్రాంతంలో, వీరారెడ్డిపల్లి నివాసి అయిన బరిగే సుగుణమ్మ అనే మహిళ, వీరారెడ్డిపల్లి బస్టాండ్ వద్ద బస్సు దిగి తన గ్రామం వైపు నడుచుకుంటూ వెళుతోంది. ఆ సమయంలో, ఒక గుర్తు తెలియని వ్యక్తి వెనుక నుండి వచ్చి ఆమె మేడలో ఉన్న చైన్ లాక్కొని సంఘటన స్థలం నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు. బాధితురాలి కేకలు విన్న స్థానికులు వెంటనే నిందితుడిని వెంబడించి పట్టుకుని, దేహశుద్ధి చేసి తుర్కపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులకు అప్పగించారు. ఫిర్యాదు అందిన వెంటనే, తుర్కపల్లి సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేసిన, సదరు వ్యక్తి పేరు:పులకల ధర్మరాజు, హైదరాబాద్ అని తెలిసింది, తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలియజేసారు.

# మర్రిగూడ లో వైభవంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం





**మర్రిగూడ ఫిబ్రవరి 17 ప్రభాత సూర్య :** మర్రిగూడ లో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి రథోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది అనంతరం మాస నీలిమ, చంద్రశేఖర్, కర్నాటి రాములు రాజమణి, వాళ్ల కుమారులు , భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, ఉప సర్పంచ్ రమేష్, పొనుగోటి అంజన్ రావు, గ్రామ పెద్దలు స్వామివారిని దర్శించుకున్నారు గ్రామస్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది

# సిరిపురం పాఠశాలను సందర్శించిన ఓ సెట్ ప్రతినిధుల బృందం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి17:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపుర ఉన్నత పాఠశాలలను సందర్శించిన (రూూూ) వన్ స్కూల్ ఎట్ట టైం బృందం గతంలో సిరిపుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదులు నిర్మించిన సంస్థ ఈరోజు ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను, సిరిపుర ఉన్నత పాఠశాలలను మేడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆన్ ఫైట్ టెక్నాలజీ కంపెనీ ప్రతినిధి మాధవి ఓ షార్ట్ ప్రతినిధి నరసింహారావు పాఠశాలలను సందర్శించి పాఠశాలలకు అవసరమైన మౌలిక వస్తువులను సమకూర్చడానికి ప్రతిపాదనలను పంపించడానికి ఈ రెండు పాఠశాలలను సందర్శించి పాఠశాలలకు అవసరమైన వసతులను సమకూర్చడానికి పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిపురం ప్రధాన ఉపాధ్యాయురాలు మంజుల ముత్తంగి ప్రధాన ఉపాధ్యాయురాలు శారద సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ పాల్గొనడం జరిగింది.



## ఎడిటోరియల్



## సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్చగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది.చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు.

అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి.

## పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !




భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవువతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మూలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది.

## టీడీపీ నేతల్లో ఆనందం లేదెందుకంటే

తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ ఎన్నికల హీట్ మొదలయింది. వచ్చే ఏడాది నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. అందులో వైసీపీకి చెందిన మూడు, టీడీపీకి చెందిన ఒక స్థానం ఖాళీ అవుతుంది. టీడీపీకి చెందిన సానా సతీష్ తో పాటు వైసీపికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు పరిమళ్ నత్వానీ పదవీ కాలం పూర్తి కావస్తుంది. అయితే ఇదే ఇప్పుడు టీడీపీ అధిష్టానికి తలనొప్పిగా మారింది. టీడీపీకి చెందిన సానా సతీష్ కు మరోసారి రెన్యువల్ చేయాల్సి ఉంటుంది. ఆయన పూర్తి కాలం పదవిలో లేకపోవడంతో మరొక అవకాశం ఇవ్వాలని ఇప్పటికే నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆ ఒక్కటీ మాత్రం సానా సతీష్ కు తిరిగి దక్కనుంది.ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఖచ్చితంగా కూటమి గెలుచుకుంటుంది. అందుకే ఈ సారి ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉందని సమాచారం. ఇక మిగిలేది మూడు మాత్రమే. ఈ మూడింటిలో టీడీపీకి దక్కేది ఒక్కటేనని తెలుస్తోంది. ఎందుకంటే పరిమళ్ నత్వానీ స్థానంలో బీజేపీ నేత ఒకరిని పోటీకి దింపేందుకు ఇప్పటికే ఒప్పందం కుదిరినట్లు సమాచారం. రాష్ట్రంలో బీజేపీ నేతకు ఈ అవకాశం ఇస్తారా? లేక జాతీయ స్థాయిలో మరొకరికి ఇస్తారా? అన్నది మత్రం తేలకపోయినా మూడింటిలో ఒక్కటి మాత్రం కమలం ఖాతాలో పడుతుంది. చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల ఢిల్లీ పర్యటనలో వచ్చే ఏడాది ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో మిత్రపక్షమైన బీజేపీకి ఇస్తామని చెప్పి వచ్చినట్లు కూడా హస్తిన నుంచి వినిపిస్తున్న టాక్.ఇక మరొకటి జనసేనకు ఖచ్చితంగా ఈ సారి రాజ్యసభ అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో అవకాశం కలగలేదు. అయితే ఖాళీ అవుతున్న నాలుగు స్థానాల్లో ఒకటి ఇస్తామని చంద్రబాబు పవన్ కల్యాణ్ కు ఎప్పుడో మాట ఇచ్చినట్లు అంటున్నారు. జనసేన నుంచి అభ్యర్థి ముందుగానే ఖరారయినట్లు తెలుస్తోంది. లింగమనేని రమేష్ ను జనసేన నుంచి పోటీ చేయించి రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు.

## కేసీఆర్ ను నమ్మేదెలా

బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మళ్లీ యాక్టివ్ కానున్నారన్నది ఆ పార్టీ నేతలకే నమ్మకం కలగడం లేదు. ఎందుకంటే పార్టీ ఆవిర్భావ సభలో వరంగల్ లో ఇక జనంలోనే ఉంటానని చెప్పిన కేసీఆర్ నిన్నటి వరకూ బయటకు రాలేదు. ఇప్పుడు మరోసారి వచ్చి ఇదిగో వస్తున్నానంటే నమ్మడానికి పార్టీ నేతలు కానీ, కార్యకర్తలు కాని మానసికంగా సిద్ధంగా లేరు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వరంగల్ లో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో కూడా ఇలాగే ప్రకటన చేశారు. కానీ ఆవిర్భావ దినోత్సవాలు జరిగి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఫామ్ హౌస్ గడప దాటలేదు. వరంగల్ సభలో కూడా ఆవేశంగా ప్రకటించిన కేసీఆర్ తర్వాత అయితా పయితా లేరు. అదే విషయాన్ని ఇప్పుడు కార్యకర్తలు గుర్తుకు తెస్తున్నారు.దాదాపు చాలా రోజుల తర్వాత తెలంగాణ భవన్ కు వచ్చిన కేసీఆర్ పార్టీ నేతల సమావేశంలో ఆవేశంగా మాట్లాడారు. నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ఆదేశించారు. అయితే ఈ మూడు సభలకు కేసీఆర్ హాజరవుతారా? లేదా? అన్నది ఇప్పటికీ అందరికీ అనుమానమే. కానీ తాను వస్తానని చెప్పి అన్ని ఏర్పాట్లు చేయమంటారు. కానీ వచ్చేంత వరకూ నమ్మకం లేదన్నది బీఆర్ఎస్ నేతల నుంచి వినిపిస్తున్న మాట. అయితే ఇక కేసీఆర్ బయటకు రాకపోతే అసలుకే ఎసరు తప్పదన్న భయం నేతల్లో ఇప్పటికే నెలకొని ఉంది. ఇప్పటికే అన్ని ఎన్నికల్లో ఓటమి పాలయిన బీఆర్ఎస్ ఇక కేసీఆర్ బయటకు రాకపోతే మరింత క్యాడర్ నీరుగారిపోతుందని తెలుసు.బీఆర్ఎస్ వర స ఓటములతో పాటు కుమార్తె కల్వకుంట్ల కవిత ఇప్పటికే యాత్ర పేరిట జనంలోకి వెళుతున్నారు. సామాజికయాత్ర పేరుతో తెలంగాణలో పర్యటిస్తూ పార్టీ నేతలపైనే విమర్శలు చేయడాన్ని కనీసం కేసీఆర్ ఖండించకపోవడం కూడా విమర్శలకు దారి తీస్తుంది. శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలయి రెండేళ్లు దాటుతున్నప్పటికీ పార్టీ అధినేత కేసీఆర్ కార్యకర్తలను కలిసేందుకు ఇష్టపడకపోవడం కూడా పార్టీపై ఎఫెక్ట్ పడనుందని చెబుతున్నారు. కేసీఆర్ ఫాం హౌస్ వదిలి జనంలోకి రావాలని క్యాడర్ కోరుకుంటున్నారు. కానీ కేసీఆర్ ను చూస్తుంటే ఇప్పట్లో కదిలేలా కనిపించడం లేదు. మరి కేసీఆర్ మీడియా సమావేశంలో చెప్పినట్లు బయటకు వస్తారా? రారా? అన్న చర్చ పార్టీలో జరుగుతుంది. పొన్నం కౌంటర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై



మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీడియా సమావేశంలో కూర్చుని తోలు తీస్తామంటే ఊరుకోబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోనే డీపీఆర్ వెనక్కు వచ్చిందని అన్నారు. నిజంగా నీటి పారుదల శాఖపై చర్చించాలంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలని కోరారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై చర్చించడానికి తాము కూడా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.ప్రజలు మీ తోలు తీసినా మీలో మార్పు రాలేదన్నారు. కేసీఆర్ పాతపురాణాన్ని వల్లె వేశారన్నారు. దద్దమ్మ పాలన చేసింది తాము కాదని,మీరేనని పొన్నం ప్రభాకర్ అన్నారు. మీ హయాంలో డీపీఆర్ వెనక్కు వచ్చినప్పుడు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. జగన్, మోదీతో అంటకాగినప్పుడు ఏమయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఇప్పటికే మీ బిడ్డ కవిత నీ తోలు తీస్తుందని మండి పడ్డారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.